నేటి నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీలు నిషేధం

శ్రీకాకుళం : శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, బ్యానర్లను ఈనెల 27వ తేదీ నుంచి నిషేధిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఆయన ఛాంబరులో ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, బ్యానర్ల షాపుల యజమానులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై నగరంలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, బ్యానర్లు వినియోగించకుండా ఉండేందుకు నోడల్ అధికారి, సిటీ లెవల్ టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఎవరైనా ప్లాస్టిక్ బ్యానర్లు, ఫ్లెక్సీలను నగరంలో వినియోగిస్తే అపరాధ రుసుము విధించనున్నట్లు హెచ్చరించారు. సమావేశంలో నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి జి.వెంకటరావు, శానిటరీ సూపర్‌వైజర్ బి.గణేష్ కుమార్, ఫ్లెక్సీ షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి దిశగా అడుగులు

- ప్రతి ఎకరాకూ సాగునీరు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్
- ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన
- అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు
- ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి / అర్బన్



త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో జిలాను ప్రగతిపథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలోని క్రీడా మైదానంలో గురువారం నిర్వహించిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పతాకావిష్కరణ చేసి పోలీసు దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతి కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. జిల్లాలో సాగునీటి వనరులను ఉపయోగించుకుని ప్రతి ఎకరాకూ సాగునీరందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల ద్వారా ఖరీఫ్‌లో 6.30 లక్షల ఎకరాలకు, రబీలో 70 వేల ఎకరాలకు సాగు నీరందించామని చెప్పారు. వంశధార రెండో దశ కోసం రూ.2409.79 కోట్ల సవరించిన అంచనాలకు ప్రభుత్వం పాలనాపరమైన అనుమతులను జారీ చేసిందన్నారు. హిరమండలంలోని గొట్టాబ్యారేజీ కుడి ప్రధాన కాలువపై 2.40 కిలోమీటర్ల వద్ద ప్రతిపాదించిన ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం రూ.176.35 కోట్లతో పరిపాలనా అనుమతులను జారీ చేసిందన్నారు. కడుమ, మాతల లైదాం, బొంతు, సారవకోట, కొత్తూరు, తండ్యాం, కళింగ పట్నం, మజ్జిగూడెంలో ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. అవి పూర్తయితే మరో 20,200 ఎకరాలకు సాగునీరు అందింవచ్చని తెలిపారు.

పంటల గిట్టుబాటు ధరకు చర్యలు

ఖరీఫ్‌లో 7.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ధేశించుకున్నామని చెప్పారు. ప్రస్తుతం 798 రైతుభరోసా కేంద్రాల ద్వారా 1.72 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. 2022లో ఖరీఫ్ సీజన్‌లో 65,101 మంది రైతులకు రూ.3.27 కోట్ల రాయితీతో 28,703 క్వింటాళ్ల విత్తనాలను అందించామని చెప్పారు. రబీలో ఇప్పటివరకు 8,700 క్వింటాళ్ల విత్తనాలను సరఫరా చేశామని తెలిపారు. వైఎస్సార్ రైతుభరోసా-పిఎం కిసాన్ పథకం కింద రెండు విడతలుగా రూ.3.10 లక్షల మంది రైతులకు రూ.328.39 కోట్లను అందించామని చెప్పారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో ఇప్పటివరకు మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామన్నారు.

గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్, ఎస్‌పి

223 సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష కార్యక్రమం కింద జిల్లాలో మొదటి దశలో 350 గ్రామాలను సర్వే చేసి 54,368 భూ హక్కు పత్రాలను పంపిణీ చేశామన్నారు. రెండో దశలో 223 గ్రామాల్లో రీ సర్వే పనులు చేపట్టామని తెలిపారు. ఇప్పటివరకు 785 సరిహద్దు వివాదాలను పరిష్కరించామని, 12,153 కొత్త రైతులను గుర్తించామన్నారు. జిల్లాలో 223 గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు ప్రారంభించామని తెలిపారు. జిల్లాలో 400 గ్రామాలను జిల్లా గెజిట్‌లో ముద్రించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచామని తెలిపారు.

ప్రసంగిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

మత్స్యకారుల్లో వలసల నివారణకు చర్యలు

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. మత్స్యకారుల్లో వలసల నిరోధానికి ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం వద్ద రూ.365.81 కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మించేందుకు టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

ఉద్దానంలో మార్చి నాటికి పనులు పూర్తి

ఉద్దానం ప్రాంతంలోని 807 గ్రామాలకు ఈ ఏడాది మార్చిలో రక్షిత మంచినీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఉద్దానం ఫేజ్-2 కింద రూ.265 కోట్లతో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. జగనన్న కాలనీల్లో తాగునీటి సరఫరా కోసం రూ.102.26 కోట్లను మంజూరు చేశామని తెలిపారు. పలాసలో నిర్మిస్తున్న 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, కిడ్నీ రీసెర్చ్ సెంటర్ పనులను ఈ ఏడాది మార్చిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా జిల్లాలో 33,502 మందికి శస్త్రచికిత్సల కోసం రూ.78.68 కోట్లను ప్రభుత్వం చెల్లించిందన్నారు. ఆరోగ్య ఆసరా కింద జిల్లాలో 22,396 మందికి రూ.13.44 కోట్లను అందించామని తెలిపారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా 79 పిహెచ్‌సిల్లో మెరుగైన సౌకర్యాల కల్పన కోసం రూ.51 కోట్లను ఖర్చు చేశామన్నారు.

మౌలిక వసతుల కల్పనకు చర్యలు

పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.318.56 కోట్ల అంచనాలతో బిటి, సిసి రోడ్ల నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయని, 287 పనుల్లో 241 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. నాబార్డు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్ పథకం కింద రూ.348.45 కోట్లతో ఆర్అండ్‌బి చేపడుతున్న ఐదు వంతెనలు, 16 రహదారి పనులకు గానూ మూడు వంతెనలు, ఐదు రహదారుల పనులు పూర్త య్యాయని, మరో 13 పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.

ఎంఎస్ఎంఇ పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి

2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.218.69 కోట్లతో 1795 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటై 8,732 మందికి ఉపాధి కల్పించామని చెప్పారు. తీర ప్రాంత అభివృద్ధి పథకంలో భాగంగా భావనపాడులో పోర్టు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. పోర్టు కోసం 531.69 ఎకరాలను సేకరించామని, ఇప్పటివరకు 104 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి రూ.25 కోట్ల నష్ట పరిహారం అందించామని చెప్పారు.

'ఉపాధి' కల్పనలో ప్రథమ స్థానం

ఉపాధి హామీ చట్టం ద్వారా వలసల నివారణకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ద్వారా 2022-23లో కూలీలకు పనులు కల్పించడంలో రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని చెప్పారు. వంద రోజుల పని కల్పనలో జిల్లా మూడో స్థానంలో ఉందన్నారు. అమృత్ సరోవర్ కింద జిల్లాలో 80 చెరువులను అభివృద్ధి చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఇప్పటివరకు 12 చెరువులు పూర్తి చేశామని, ఆగస్టు నాటికి మిగిలిన 68 చెరువులను అభివృద్ధి చేస్తామని చెప్పారు.

221 మందికి ప్రశాంసా పత్రాలు

అత్యుత్తమ సేవలందించిన ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలకు చెందిన 221 మందికి ప్రశాంసాపత్రాలను అందజేశారు. వీరిలో 72 ప్రభుత్వ శాఖలకు సంబంధించి 216 మందికి ఇచ్చారు. వీరితో పాటు ఐదు స్వచ్ఛంద సంస్థల నుంచి ఒక్కక్కరికి ప్రశంసాపత్రాలను అందించారు.

స్వాతంత్ర్య సమరయోధులకు సత్కారం

కోటబొమ్మాళి మండలం తిలారుకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులు మంత్రి అప్పలరామయ్య, భార్య అప్పలనరసమ్మకు దుశ్శాలువతో సత్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

స్టాల్స్ సందర్శన

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పలు ప్రభుత్వ శాఖలు ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై స్టాల్స్‌ను ప్రదర్శించాయి. రవాణా, మత్స్య, వ్యవసాయ, పశుసంవర్థక, విద్య, మహిళాశిశు అభివృద్ధి సంస్థ, విపత్తు స్పందన, అగ్నిమాపక, నీటిపారుదల, ఉద్యాన శాఖ, గిరిజన సహకార సంస్థ, సీతంపేట సేంద్రియ అటవీ వ్యవసాయ ఉత్పత్తులు, డిఆర్‌డిఎ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను తిలకించారు. అనంతరం పలు ప్రభుత్వ శాఖలు మంజూరు చేసిన రుణాలు, ఆర్థికసాయాన్ని లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో ఎస్‌పి జి.ఆర్ రాధిక, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, డిఎఫ్ఒ నిషాకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, ఆర్‌డిఒ బొడ్డేపల్లి శాంతి, పలు శాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శకటాలు

పౌరసరఫరాలు, గృహనిర్మాణ, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, వైద్యారోగ్యం, 104, 108, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి సంస్థ, విద్య, జలవనరులు, జల్‌జీవన్ మిషన్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, విపత్తులు అగ్నిమాపక శాఖలు ఆయా విభాగాల ప్రగతిని తెలియజేస్తూ శకటాల ప్రదర్శన అందరినీ ఆకర్షించాయి. శకటాల ప్రదర్శనలో డ్వామా శకటానికి ప్రథమ స్థానం, ఆర్‌డబ్ల్యుఎస్‌కు ద్వితీయ స్థానం, గృహనిర్మాణ శాఖకు తృతీయ స్థానం కైవసం చేసుకున్నాయి.

ప్రథమ బహుమతి పొందిన డ్వామా శకటం

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. దేశభక్తిని మేళవిస్తూ సాగిన నృత్యాలు ఉత్తేజం నింపాయి. నృత్య ప్రదర్శనల్లో పాల్గొన్న న్యూ సెంట్రల్ స్కూల్‌కు చెందిన చిన్నారిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. నృత్య ప్రదర్శనల్లో గార కెజిబివి పాఠశాలకు ప్రథమ బహుమతి, కళ్లేపల్లి సంప్రదాయం గురుకులానికి ద్వితీయ స్థానం, రణస్థలం ఎన్ఇఆర్ స్కూల్ తృతీయ స్థానం కైవసం చేసుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించారు.

ప్రథమ బహుమతి పొందిన గార కెజిబివి విద్యార్థుల ప్రదర్శన

వంశధార ఎస్ఇ డోల తిరుమలరావుకు ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అత్యుత్తమ సేవలకు అందించిన పలు ప్రభుత్వశాఖల ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు 221 మందికి కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ప్రశంసాపత్రాలను అందజేశారు.

జి.వి చిట్టిరాజు, కిరణ్‌కుమార్

సుబ్రమణ్యం, మన్మథరావు, డి.రామ్మూర్తి, కె.శరత్‌బాబు, మధుసూదనరావు, షమివుల్లా

బి.రమేష్, ఎం.ప్రవల్లిక, విజయ్‌కుమార్, నాగేశ్వరరావు, సూర్యకుమారి, ప్రేమకుమార్, రేవతి, శ్రీరామ్మూర్తి, విశ్వనాథం, యశస్వి

డి.పి రంగారావు, ఎస్.లక్ష్మి, సుజాతకుమారి, బి.జి.మనోహర్, రవికుమార్, బి.పార్వతి, త్రినాథరావు, కృష్ణకుమారి, రవికుమార్, కె.మధుబాబు

పి.యతిరాజులు, జానకి, రామ్మూర్తి, భాస్కరరావు, కె.లలితరావు, చిన్నమురళీకృష్ణ, రంగారావు, తులసీదాస్, సోమేశ్వర, నారాయణరావు

సూర్యనారాయణ, మధుసూదనరావు, శ్రీనివాస్‌రెడ్డి, సంతోషి, వెంకటరాజు, భాస్కరరావు, మహేశ్వరరావు, గిరిధర్, దయాసాగర్, స్రవంతి

వెంకటరావు, సునీత, సుశీల, ఎం.సుధారాణి, విజయ్‌కుమార్, ఉమామహేశ్వరరావు, వెంకటరమణ, శ్రీనివాసరావు, హరికృష్ణ, పోలినాయుడు

మోహనరావు, శ్రీలత, భారతమ్మ, ఉదయ్ భాస్కర్, అప్పారావు, నరసింహమూర్తి, అరుణ మణి, కీర్తి, మంగమ్మ, శిరీష

శరత్‌కుమార్, పి.సావిత్రి, సాయిప్రసాద్, గురునాథరావు, శ్రీనివాసరావు, ఇందిర, కమల్‌హాసన్, ఈశ్వరరావు, వెంకటేష్, కె.రాజు

రైతాంగంపై కేంద్రం నయవంచన

- రైతు, వ్యవసాయ, కార్మిక, ప్రజా సంఘాల నాయకుల ధ్వజం
- రైతుల ట్రాక్టర్ మార్చ్
- పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్, పలాస

రైతాంగంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కపట ప్రేమ కనబరుస్తోందని రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజాసంఘాల నాయకులు విమర్శించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రైతుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యాన శ్రీకాకుళం నగరం, పలాసలో ట్రాక్టర్లతో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. శ్రీకాకుళం నగరంలోని ఏడు రోడ్ల జంక్షన్ నుంచి సూర్యమహల్ జంక్షన్ వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. పలాసలో కాశీబుగ్గ అమ్మ ఆశ్రమం నుంచి మూడు రోడ్ల కూడలి, శ్రీనివాస లాడ్జి మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతులకు నష్టదాయకమైన నల్ల చట్టాలను తీసుకొచ్చిందని, వీటిని వ్యతిరేకిస్తూ రైతులు దేశ రాజధానిలో సుదీర్ఘ కాలం పాటు పోరాటాలు చేస్తే వాటిని నిలుపుదల చేసిందని గుర్తుచేశారు. ఆ సందర్భంలో రైతుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పినా ఇంతవరకూ ఆ ఊసెత్తడం లేదని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ కమిషన్ సూచనల ప్రకారం మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కేరళ తరహాలో రైతులకు ప్రయోజనం కల్పించడానికి రుణ విమోచన చట్టం తేవాలని, విద్యుత్ బిల్లు వెనక్కి తీసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా రైతులను ఆదుకునేందుకు సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అడుగుజాడల్లో రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం పయనిస్తూ వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి రైతాంగానికి అన్యాయం చేస్తోందని విమర్శించారు. చేస్తున్నారన్నారు. తక్షణమే మోటార్లకు మీటర్లు బిగించడం నిలుపుదల చేయాలన్నారు. కార్పొరేట్ సంస్థల నుంచి వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాపు సింహాచలం, రైతు, ప్రజాసంఘాల, వామపక్షాల నాయకులు బలగ శ్రీరామ్మూర్తి, చాపర వెంకటరమణ, వంకల మాధవరావు, తామాడ సన్యాసిరావు, ఎన్.గణపతి, ఎ.సత్యం, ఎన్.గోవర్ధనరావు మద్దిలి వినోద్ కుమార్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

పలాసలో ర్యాలీ నిర్వహిస్తున్న రైతు, కార్మిక సంఘాల నాయకులు

రథసప్తమికి ట్రాఫిక్ ఆంక్షలు

80 అడుగుల రోడ్డులో వాహనాల పార్కింగ్

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

రథసప్తమి నేపథ్యంలో శ్రీకాకుళం నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు పలు చర్యలు చేపట్టారు. నాలుగు రూట్‌లుగా విభజించి ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయనున్నారు. ఈమేరకు ఎస్‌పి జి.ఆర్ రాధిక గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ట్రాఫిక్ ఆంక్షలు ఈనెల 27వ తేదీ రాత్రి ఎనిమిది గంటల నుంచి మరుసటి రోజు రాత్రి 12 గంటల వరకు ఇవి అమలు కానున్నాయని పేర్కొన్నారు.

ట్రాఫిక్ మళ్లింపు ఇలా...

రూట్ నెంబర్-1 : పెద్దపాడు నుంచి రామలక్ష్మణ మీదుగా నగరంలోకి వచ్చే వాహనదారులు సూర్యమహల్ నుంచి చిన్నబరాటం వీధి, పాతబస్టాండ్ కూడలి, జెడ్‌పి కార్యాలయం, సంతోషిమాత గుడి, వాంబే కాలనీ మీదుగా 80 అడుగుల రహదారిలో ఏర్పాటు చేసి పార్కు ప్రదేశానికి చేరుకుని వాహనాలు పార్కింగ్ చేయాల్సి ఉంటుంది.

రూట్ నెంబర్-2 : నవభారత్, బాలభారతి కూడలి నుంచి నగరంలోకి వచ్చే వాహనదారులు గుజరాతీపేట కూడలి, ఏడు రోడ్ల కూడలి, పందుంపుల్ల కూడలి, పాతబస్టాండ్, జెడ్‌పి కార్యాలయం, సంతోషిమాత గుడి, వాంబే కాలనీ మీదుగా 80 అడుగుల రహదారిలో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశానికి చేరుకుని వాహనాలు పార్కింగ్ చేయాల్సి ఉంటుంది.

రూట్ నెంబర్-3 : కొత్తరోడ్డు, బలగ కూడలి మీదుగా వచ్చే వాహనదారులు ఆర్‌టిసి కాంప్లెక్స్, అంబేద్కర్ కూడలి, డే అండ్ నైట్, ఏడు రోడ్ల కూడలి, పందుంపుల్ల కూడలి, పాతబస్టాండ్, జెడ్‌పి కార్యాలయం, సంతోషిమాత గుడి, వాంబే కాలనీ మీదుగా 80 అడుగుల రహదారిలో వాహనాలు పార్కింగ్ చేయాల్సి ఉంటుంది.

రూట్ నెంబర్-4 : గార, శ్రీకూర్మం నుంచి వచ్చే వాహనాలు వాడాడ కూడలి వద్ద నిర్దేశించిన ప్రదేశంలో పార్కింగ్ చేయాల్సి ఉంటుంది.

దర్శన అనంతరం ఇలా...

సూర్యనారాయణ స్వామి ఆలయానికి దర్శనానికి వచ్చే సందర్శకులకు 80 అడుగుల రోడ్డు వద్ద పార్కింగ్ ప్రాంతం ఏర్పాటు చేశారు. దర్శనం అనంతరం 80 అడుగుల పార్కింగ్ ప్రాంతం నుంచి అరసవల్లి మిల్లు కూడలి, ఉమెన్స్ కళాశాల, సూర్యమహల్ మీదుగా రామలక్ష్మణ కూడలి మీదుగా పెద్దపాడుకు వైపు వెళ్లాల్సి ఉంటుంది.

ఘనంగా గణతంత్ర వేడుకలు

టెక్కలి : జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

పలాస : జెండాను ఆవిష్కరించిన ఆర్‌డిఒ సీతారామ్మూర్తి

పలు వేషధారణల్లో గీతాంజలి విద్యార్థులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రిపబ్లిక్ డే సందర్భాని పురస్కరించుకుని కలెక్టరేట్‌లో జెసి ఎం.నవీన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ముందుగా గాంధీజీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ ఎం.రాజేశ్వరి, కలెక్టరేట్ ఎఒ రాజేశ్వరరావు పాల్గొన్నారు. కాస్మోపోలిటన్ క్లబ్‌లో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి మోహనరావు, కృష్ణమోహన్, సత్యంనాయుడు పాల్గొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద కమిషనర్ చల్లా ఓబులేసు, జెడ్‌పి కార్యాలయం వద్ద సిఇఒ ఆర్.వెంకటరామన్, డిపిఒ కార్యాలయం వద్ద జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, శర్వాణి విద్యాలయం వద్ద సంస్థ డైరెక్టర్ అంధవరపు సూరిబాబు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అలాగే ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో డిసిసి అధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి, అన్నాజీరావు, దేశల్ల గోవింద మల్లిబాబు, ఈశ్వరి స్వీట్లు పంపిణీ చేశారు.

వైసిపి కార్యాలయం ఆవరణలో కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎం.వి.పద్మావతి, కళింగకోమటి కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, సురంగి మోహనరావు, డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్, సూర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం : నగరంలోని ఎస్‌పి కార్యాలయం ఆవరణలో ఎస్‌పి జి.ఆర్.రాధిక జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ నిబద్ధతతో, నిష్పక్షపాతంగా ప్రజలు హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో సెబ్ జాయింట్ డైరెక్టర్ నాగమణికంఠ, డిఎస్‌పిలు మహేంద్ర, ఎస్.బాలరాజు, ఎన్.ఎస్.ఎస్.శేఖర్, ఎస్.వాసుదేవ్, ప్రసాదరావు, డి.ప్రసాదరావు, ఎఒ శివరామరాజు పాల్గొన్నారు.

నగరంలోని గీతాంజలి స్కూల్‌లో కరస్పాండెంట్ సనపల ఉమాదేవి, అకాడమిక్ ఇన్‌ఛార్జి బొడ్డేపల్లి పద్మజ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సింగూరు రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

నగరంలోని కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో డైరెక్టర్ బి.ఎస్.చక్రవర్తి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటఅప్పారావు, ఎన్ఎస్ఎస్ పిఒ మజ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టెక్కలి : టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో సబ్‌కలెక్టర్ తాటిమూకల రాహుల్‌కుమార్ రెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వద్ద జడ్జి టి.హరిత, తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ కిషోర్, టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబురు గోవిందమ్మ, రవీంద్రభారతి పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ కె.పద్మజ, అమ్మఒడి స్కూల్ వద్ద కరస్పాడెంట్ బరాటం శ్రీనివాసరావు, బిఎస్‌జెఆర్ కళాశాల ఆవరణలో కరస్పాడెంట్ కోత మురళీధర్, విశ్వజ్యోతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దుప్పల రవికుమార్, ఓక్లాండ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో ప్రిన్సిపాల్ మల్లా మధులత, సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద ఎటిఒ రామకృష్ణ, ఆదర్శ పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ నౌపడా సింహాచలం, శాఖాగ్రంథాలయం వద్ద గ్రంథాలయాధికారి ఎస్.రామారావు, పేడాడ విద్యా సంస్థల ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి టి.హరిత, విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం వద్ద అధ్యక్షులు రోణంకి రామచంద్రరావులు జాతీయ పతాకాలను ఎగురవేశారు.

టిడిపి కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు బగాది శేషగిరి, జనసేన పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌ఛార్జి కణితి కిరణ్‌కుమార్, బిజెపి కార్యాలయం వద్ద హనుమంతు ఉదయ్‌భాస్కర్, సిపిఐ కార్యాలయం ఆవరణలో యడ్ల గోపీలు, చాకిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రదానోపాధ్యాయులు శ్రీనివాసరావు, భూరగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు ఎ.చిన్నారావు, నర్సింగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద హెచ్‌ఎం సోమేశ్వరరావు, లింగాలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం టి.అనురాధ కూడా జాతీయపతాకాన్ని ఎగురవేశారు.

పొందూరు : స్థానిక జ్యుడిషియల్ ఫస్టుక్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు వద్ద న్యాయమూర్తి పి.ఎస్.వి.బి.కృష్ణసాయితేజ, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎస్.రాంబాబు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ సీపాన హరిహరరావు, లోలుగు కెజిబివి వద్ద ప్రిన్సిపాల్ ఆర్.సౌమ్య, శ్రీవేద పాఠశాల ఆవరణలో డైరెక్టర్ బోడ బాబూరావు, సిస్టమ్ కళాశాల వద్ద కరస్పాండెంట్ మొదలవలస మోహనరావు, కింతలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ జె.సునీత, ప్రాంతీయ పశు వైద్యశాల వద్ద పశువైద్యాధికారి పి.ఎస్.జి.బాలకృష్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి కిల్లి ఉషారాణి, జెడ్‌పిటిసి లోలుగు కాంతారావు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్, ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్‌పిటిసి దుబ్బ వెంకటరావు, జూనియర్ సివిల్ కోర్టు వద్ద జడ్జి సి.హరిప్రియ, పోలీస్ స్టేషన్ అవరణలో టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి, చీపుర్లపాడు సచివాలయం వద్ద సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు, అప్పలస్వామి జాతీయ జెండాను ఎగురవేశారు.

టెక్కలి : ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు జాతీయ జెండా ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, డీన్ డాక్టర్ బి.వి.రమణ, డాక్టర్ ఎం.జయమన్మథరావు, ఎన్ఎస్ఎస్ పిఒ డాక్టర్ బి.బలరాం, పీడీలు పాల్గొన్నారు.

లావేరు : తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ దిలీప్‌చక్రవర్తి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ కుప్పిలి సురేష్ కుమార్, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ ఎ.కోటేశ్వరరావు, మురపాక కెజిబివి వద్ద ప్రిన్సిపాల్ బల్లా సుధ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి లుట్ట అమ్మాజమ్మ, జెడ్‌పిటిసి మీసాల సీతంనాయుడు, మండల ప్రత్యేక ఆహ్వానితులు రొక్కం బాలకృష్ణ, ఎంఇఒ లండ ఈశ్వరరావు, ఎపిఎం ఎం.మాధవీలత పాల్గొన్నారు.

సరుబుజ్జిలి : ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ రాబిల్లి భూషణరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దుగ్గివలస రాంప్రసాద్ విద్యార్థులచే దేశభక్తి గీతాలు ఆలపించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు ధనుంజయరావు, చిన్నారావు, లైబ్రేరియన్ ఆకెళ్ల రామారావు, కృష్ణమూర్తి, రమేష్‌సాహూ, వినోద్ రాజు, శ్రీనివాసరావు, విజయ, సంగీత, ఢిల్లీరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కృపారాణి

నరసన్నపేట: నడగాం ఎంపియుపి పాఠశాల గణతంత్ర దినోత్సవం సందర్భంగా పొట్నూరు విష్ణుమూర్తి, గోవిందరావులు రూ.8 వేలు విలువ చేసే బహుమతులను విజేతలకు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్. వెంకటరమణ, ఎన్.కామేశ్వరి, నరసింహమూర్తి, శ్రీదేవి, విద్యాకమిటీ చైర్మన్ ఎల్.తిరుపతిరావు పాల్గొన్నారు.

ఆమదాలవలస : స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయమూర్తి టి.మణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కణితి విజయలక్ష్మి, న్యాయవాదులు బొడ్డేపల్లి మోహనరావు, వాడవలస రాజేశ్వరరావు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఎం.రేణుక, ఎంపిపి తమ్మినేని శారద జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి బెండి గోవిందరావు, ఎంపిటిసి అన్నెపు భాస్కరరావు, మండల పరిషత్ పరిపాలన అధికారి వాసుదేవరావు, ఎపిఎం పైడి కూర్మారావు, ఉపాధి హామీ ఇసి గట్టి రాము పాల్గొన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి అన్నెపు కోటేశ్వరరావు, మున్సిపల్ కార్యాలయం వద్ద ఇన్‌ఛార్జి కమిషనర్ కె.అప్పలనాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మేనేజర్ బి.అప్పలనాయుడు, టిపిఎస్ హెచ్.వి.సత్యనారాయణ, అకౌంటెంట్ ఐ.సాయిరాం, ఆర్ఐ డి.రామారావు పాల్గొన్నారు. డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ఎస్.ఎన్.స్వామి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఉషాపద్మిని, అధ్యాపకులు బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బొమ్మలాట శ్యాంసుందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారి జె.రవిబాబు పాల్గొన్నారు. పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి దిగువన విశ్రాంతి సాయుధ సరిహద్దు భద్రతా దళం (బిఎస్‌యఫ్) సంక్షేమ సంఘం అధ్యక్షుడు కిల్లి వెంకటరమణమూర్తి, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎస్.గణపతి, శ్రీనివాసచార్యులపేట గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి, కొర్లకోట సచివాలయం వద్ద సర్పంచ్ సనపల అన్నపూర్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పలాస : జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జడ్జి పి.రవిశంకర్, ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ఆర్‌టిడి టి.సీతారామ్మూర్తి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎల్.మధుసూదన్‌రావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఎన్.రమేష్‌నాయుడు, మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ టి.రాజగోపాల్, మదర్ థెరిసా స్కూల్‌లో ఆవరణలో చైర్మన్ వజ్జ బాబూరావు, గౌతమ్ స్కూల్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.

జలుమూరు: తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ బి.సత్యం, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ జి.వి.రవికుమార్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ పి.పారినాయుడు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి వాన గోపి పాల్గొన్నారు.

నందిగాం : తహశీల్దార్ కార్యాలయం వద్ద డిటి భాగ్యలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ హెచ్.వి.రమణమూర్తి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ మహమ్మద్ అలీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు వై.హరిబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి, జె.జయరామ్, ఎ.విష్ణు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : తహశీల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ పి.సరోజిని, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ పి.చంద్రకుమారి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ రాజేష్, ఎంఆర్‌సి కార్యాలయం వద్ద ఎంఇఒ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

జి.సిగడాం : తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ వేణుగోపాలరావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి మాసీ సత్యవతి, మోడల్ స్కూల్, కెజిబివి, సంతవురిటి, దేవరవలస, జి.సిగడాం హైస్కూళ్ల వద్ద, అద్దానంపేట ప్రాథమిక పాఠశాల వద్ద ఎంపిటిసి జాతీయ జెండాను ఎగురవేశారు.

పోలకి : మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఈశ్వరరావు, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ కె.శ్రీరాములు, వెలుగు కార్యక్రమం వద్ద ఎపిఎం రాజారావు, ఎపి మోడల్ స్కూల్ వద్ద ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి ముద్దాడ భైరాగినాయుడు, వైసిపి మండల కన్వీనర్ కణితి కృష్ణారావు, ఆర్.త్రినాథరావు పాల్గొన్నారు.

బూర్జ : తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎస్.రమణారావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆర్ఐఒ ఎస్.కవిత్‌నాయుడు, ఎంపిడిఒ కార్యాలయం వద్ద జెడ్‌పిటిసి బెజ్జిపురపు రామారావు, పెద్దపేట ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయం ఆవరణలో డైరెక్టర్ నూక సన్యాసిరావు జాతీయ జెండాను ఎగురవేశారు.

జాతీయ జెండాకు ఇటుకులే దన్ను

మండల పరిషత్ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసేందుకు జెండా కర్రకు ఇటుకులే దన్నుగా ఉంచారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలకు ఎంపిడిఒ, ఇఒపిఆర్‌డి గైర్హాజరయ్యారు.

కవిటి: తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఆర్.అప్పారావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇఒపిఆర్‌డి శివాజీపాణిగ్రహి, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ కె.రాము, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండలంలోని పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి కడియాల పద్మ ప్రకాష్, పిఎసిఎస్ అధ్యక్షుడు దేవరాజ్ సాహూ, నాయకులు పులకల శ్రీరాములు, ఎ.నీలయ్య, ఎఒ జయంత్ ప్రసాద్, ఎంఇఒ ధనుంజయ మజ్జి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : మున్సిపల్ కార్యాలయం, బెల్లుపడా మున్సిపల్ పాఠశాల ఆవరణలో చైర్‌పర్సన్ పి.రాజ్యలక్ష్మి, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ గురుప్రసాద్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ రామారావు, పోలీస్ స్టేషన్ వద్ద సిఐ ఈశ్వరచంద్రప్రసాద్, జ్ఞాన భారతి విద్యా సంస్థల వద్ద కార్యదర్శి జోహార్‌ఖాన్, శాంతి నికేతన్ విద్యా సంస్థల వద్ద చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి, సత్యసాయి విద్యా సంస్థల వద్ద కృష్ణమూర్తి, ఆదిత్య కాలేజీ ఆవరణలో రమణ, స్వర్ణ భారతి విద్యా సంస్థల వద్ద చైర్మన్ చాటల్ తులసీదాస్‌రెడ్డి, వెంకటేశ్వర విద్యాసంస్థ వద్ద దిల్లేసు, ఎపి మోడల్ స్కూల్ ఆవరణలో ప్రిన్సిపాల్ శివప్రసాద్, ఎల్ఐసి కార్యాలయం వద్ద బ్రాంచ్ మేనేజర్ మూర్తి, టి.బెర్హాంపురంలో మండల పరిషత్ పాఠశాల వద్ద ఎంపిపి బోర పుష్పలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

పొందూరు : జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న జడ్జి కృష్ణసాయితేజ

కోటబొమ్మాళి : మాట్లాడుతున్న సిఐ సూర్యచంద్రమౌళి

వజ్రపుకొత్తూరు : తహశీల్దార్ కార్యాలయం వద్ద డిటి గిరిరాజు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ సిహెచ్.ఈశ్వరమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గోవిందపురం, గరుడభద్ర, కొత్తపేట, సైనూరు సీతాపురం, బొడ్డపాడు, అమలపాడు, ఉద్దానం రామకృష్ణాపురం, పాత టెక్కలి, రేయ్యిపాడు, ఉద్దానం గోపినాథపురం, నగరంపల్లి డోకులపాడు సచివాలయం వద్ద సర్పంచ్‌లు, వజ్రపుకొత్తూరులో ఆటో యూనియన్ సభ్యులు జాతీయ జెండాను ఎగురవేశారు.

రణస్థలం రూరల్ : మండలంలోని బందుపల్లిలో ఉన్న ఎన్ఇఆర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కూల్‌లో ఆవరణలో స్కూల్ చైర్మన్ నడుకుదిటి ఈశ్వరరావు, రావాడ పిహెచ్‌సి ఆవరణలో వైద్యాధికారి ధర్మాన సుమన్, సూర్య స్కూల్ వద్ద ప్రిన్సిపాల్ సత్యమణి, ఐరిష్ స్కూల్ ఆవరణలో డైరెక్టర్ కె.హరికృష్ణ, ఆర్‌సిఎం పాఠశాల వద్ద డైరెక్టర్ ఇమాన్యూల్, ట్వింకిల్ స్కూల్ ఆవరణలో ప్రిన్సిపాల్ ప్రభారాణి, కోష్ట కూడలి వద్ద ఉన్న నారాయణ స్కూల్ వద్ద డైరెక్టర్ కె.మంజు భార్గవి, సక్సస్ స్కూల్ ఆవరణలో డైరెక్టర్ కె.రమణ జాతీయ జెండాను ఎగురవేశారు.

కొత్తూరు : స్థానిక వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆవరణలో కరస్పాండెంట్ గేదెల సుధారాణి జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణారావు, అధ్యాపకులు జి.మహేష్‌బాబు, సురేష్ పాల్గొన్నారు.

కంచిలి : మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ చల్ల శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ హైమావతి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

సోంపేట : కోర్టుల సముదాయం వద్ద న్యాయమూర్తులు, మండల పరిషత్, తహశీల్దార్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ కార్యాలయం, సంస్కార భారతి విద్యా సంస్థ వద్ద కరస్పాండెంట్ డాక్టర్ దాసు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రిపబ్లిక్ డే సందర్భంగా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ నుంచి ఎఒ బి.నరసింహమూర్తి ఉత్తమ అవార్డును స్వీకరించారు. ఆయనకు వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు అభినందించారు.

బహుమతులను అందజేస్తున్న విజయ

వాలీబాల్ విజేత బల్లపుట్టుగ

ప్రజాశక్తి- కవిటి

జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల విజేతగా బల్లపుట్టుగ నిలిచింది. శ్రీచక్రధర యువజన సంఘం ఆధ్వర్యాన బెజ్జిపుట్టుగలో రెండు రోజులుగా నిర్వహించిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు బుధవారం రాత్రి ముగిశాయి. ఈ పోటీల్లో ప్రగడపుట్టుగ బివైఆర్ ద్వితీయ స్థానం కైవసం చేసుకోగా, బెజ్జి పుట్టుగ, ప్రగడపుట్టుగ తృతీయ, చతుర్ధ స్థానాల్లో నిలిచాయి. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోటీల్లో బెస్ట్ అఫెన్స్‌గా బల్లిపుట్టుగకు చెందిన గోపి, బెస్ట్ సెట్టర్‌గా ప్రగడపుట్టుగకు చెందిన నరేష్, బెస్ట్ ఆల్‌రౌండర్‌గా బల్లి పుట్టుగకు చెందిన సాయి, బెస్ట్ డిఫెన్స్‌గా బల్లిపుట్టుగకు చెందిన విజయరామరాజు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రెండు రోజులుగా క్రీడలు సక్రమంగా నిర్వహించేందుకు కృషి చేసిన పిఇటిలు బల్లెడ రమేష్, దీనారావు, నేతాజీలను యువజన సంఘం సభ్యులు సన్మానించారు. అనంతరం విజేతలకు జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.పి.నారాయణస్వామి, వైస్ ఎంపిపి కర్రి గోపయ్య, జెడ్‌పిటిసి మాజీ సభ్యుడు పొందల కృష్ణారావు, ఎంపిటిసి దుద్ది సతీష్, చక్రధర యువజన సంఘం అధ్యక్షుడు పొందల మురళి, పొందల రాంబాబు, ఎస్.పి.ప్రవీణ్‌కుమార్, బార్ల జగన్నాథం, గుర్రాల దివాకర్, గొండ్యాల రామ్మూర్తి, బొడ్డ మోహనరావు, పొందల జానకిరామయ్య, లండ రాఘవులు, దుదిస్టి, పొందల నారాయణమూర్తి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి- టెక్కలి

చట్టాల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయని, వాటిని విద్యార్థులు, యువత అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి టి.హరిత అన్నారు. మండలంలోని పాతనౌపడా వద్ద ఉన్న పేడాడ విద్యా సంస్థల ఆధ్వర్యాన గురువారం మండల న్యాయ సేవా విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలు, శిక్షలు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతిఒక్కరూ చదవాలని కోరారు. కళాశాల డైరెక్టర్ పేడాడ చంద్రశేఖర్ ఆజాద్ మాట్లాడుతూ పుస్తకాన్ని అవపోషనం పట్టిన వారు ఎప్పుడూ మేధావిగానే ఉంటారని అన్నారు. అయితే చైతన్యం సమాజానికి అవసరమన్నారు. కార్యక్రమంలో పి.బి.దేవి, ఉపాధ్యాయ శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ వి.భోగస్వామి, ప్రణవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీల, శ్రీవిద్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.రామారావు, రాయి సునీల్, నర్తు కృష్ణారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి హరిత

గోకర్ణపల్లి కార్యదర్శిపై ఫిర్యాదు

పొందూరు: మండలంలోని గోకర్ణపల్లి పంచాయతీ కార్యదర్శి బి.గోవిందరావుపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఎంపిపి కిల్లి ఉషారాణి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు గ్రామంలో ఉన్న తనకు సమాచారం గాని, ఆహ్వానం గాని చేయలేదని, ప్రోటోకాల్ పాటించలేదని ఆరోపించారు.

కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న శివాజీ

శ్రీశయన సంఘ అభివృద్ధికి కృషి

సోంపేట: శ్రీశయన సంఘ అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి గౌతు శ్యామ సుందర శివాజీ అన్నారు. సోంపేట జిల్లా శ్రీశయన సంక్షేమ సంఘం భవనంలో శ్రీశయన సంక్షేమ సంఘం కేలండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ముందుగా సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. కార్య క్రమంలో వైద్యులు తుంగాన వెంకటేశం, జెడ్‌పిటిసి తడక యశోద, ఇచ్ఛాపురం మున్సిపల్ కౌన్సిలర్ టెంకలక్ష్మి, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు, దూగానపుట్టుక సర్పంచ్ డి.భద్రాచలం, సోంపేట ఎంపిటిసి పొడుగు కామేష్, సుంకిరి జగన్నాథపురం సర్పంచ్ గాడి అఖిల్, సంఘ అధ్యక్ష, కార్యద ర్శులు ఎల్.దీనబంధు, కె.రాము పాల్గొన్నారు.


బీమాను అందజేస్తున్న రాజ్యలక్ష్మి

వైఎస్ఆర్ బీమా అందజేత

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పురుషోత్తపురం సచివాలయం పరిధిలోని 3వ వార్డులో నివాసమున్న రత్నాల బృందావన చౌదరి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ మేరకు అతని భార్య సావిత్రికి వైఎస్ఆర్ బీమా కింద రూ.5 లక్షల చెక్కును మునిసిపల్ కమిషనర్ రమేష్ ఆధ్వర్యాన చైర్‌పర్సన్ పి.రాజ్యలక్ష్మి గురువారం అందజేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పత్రి తవిటయ్య, కో-ఆప్షన్ మెంబర్ సాలిన ఢిల్లీ, సచివాలయ అడ్మిన్ సెక్రటరీ దయాకర్, వెల్ఫేర్ సెక్రటరీ సుజిత్, వాలంటీర్లు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు 'యువగళం' పాదయాత్ర

మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని వైసిపి ప్రభుత్వం విస్మరించి రాజారెడ్డి రాజ్యాంగాన్ని జగన్ అమలు చేస్తున్నారని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు ప్రజలు సమాయత్తం కావాలని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పిలుపునిచ్చారు. జిల్లా టిడిపి కార్యాలయంలో రిపబ్లిక్ డే దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం యువగళం పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. రాష్ట్రంలో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడంతో పాటు ప్రజలకు రాజ్యాంగ ఫలాలు అందించేందుకు తిరిగి టిడిపి అధికారంలోకి రావాలన్నారు. యువతకు అండగా నిలిచేందుకు యువగళం పేరుతో నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారన్నారు. ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి ఉపాధ్యక్షులు పి.ఎం.జె.బాబు, నగర టిడిపి అధ్యక్షులు మాదారపు వెంకటేష్, నాయకులు సింతు సుధాకర్, ఎస్‌సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.రమణమాదిగ పాల్గొన్నారు.

పోస్టరును ఆవిష్కరిస్తున్న లక్ష్మీదేవి

రణస్థలం : యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ మండలంలోని కమ్మసిగడం మహాలక్ష్మి తల్లి అమ్మ వారికి టిడిపి నాయకులు 101 కొబ్బరికాయలు కొట్టారు. కార్యక్రమంలో మజ్జి రామ్మూర్తి, తిప్పాన బాబూరావు, దుర్గాసి వినోద్, రమణ, గొర్లె పోలినాయుడు పాల్గొన్నారు. అలాగే టిడిపి సీనియర్ నాయకులు కళిశెట్టి అప్పలనాయుడు మండలంలోని కోటపాలెం భద్రమహంకాళి ఆలయం వద్ద 400 కొబ్బరికాయలు కొట్టారు.

లోకేష్‌ది లక్ష్యం లేని పాదయాత్ర

వైసిపి నాయకులు చింతాడ రవికుమార్

మాట్లాడుతున్న రవికుమార్

ఆమదాలవలస: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర రాజకీయ దురుద్దేశం తప్ప ఇంకొక లక్ష్యం లేదని వైసిపి నాయకులు చింతాడ రవికుమార్ అన్నారు. పట్టణంలోని జగనన్న ప్రజాసేవ కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. మాజీ సిఎం చంద్రబాబు తన 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ప్రజల కష్టాలను తెలుసుకోలేదని, అలా తెలుసుకుని ఉంటే నేడు రాష్ట్రానికి ఈ దుస్థితి ఉండేది కాదని అన్నారు. నిజంగా లోకేష్ ప్రజల కష్టాలను తెలుసుకోవడానికే ఈ పాదయాత్ర చేస్తుంటే తన తండ్రి 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ప్రజలకు చేసింది మోసమేనని లోకేష్ ఒప్పుకున్నట్లేనని విమర్శించారు. చంద్రబాబు తన రాజకీయ జీవితంలో వెన్నుపోట్లు, వ్యవస్థల దుర్వినియోగం, పెత్తందారులకు దోచిపెట్టడం లాంటి కార్యక్రమాలను కొనసాగించారని, ఇప్పుడు అదే వారసత్వాన్ని అందిపుచ్చుకోవడానికి లోకేష్ ఈ బూటకపు పాదయాత్ర చేస్తున్నాడని విమర్శించారు. సమావేశంలో వైసిపి నాయకులు కెప్టెన్ పైడి రామారావు, కొప్పల ఈశ్వరరావు, అన్నెపు కృష్ణ, గొండు నరసింగరావు, చిగురుపల్లి గిరి, గురుగుబెల్లి భాస్కరరావు, రుప్ప దుర్గారావు, చింతాడ రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

కోలాహలంగా అక్షరాభ్యాసం

ప్రజాశక్తి- కవిటి

వసంత పంచమిని పురస్కరించుకుని మండలంలోని పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు గురువారం కోలాహలంగా నిర్వహించారు. కవిటి కొత్తూరులోని ఆర్ష విజ్ఞాన భారతిలో 56 మంది, స్థానిక కళ్యాణి ఆంగ్ల పాఠశాలలో 62 మందికి సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు, నాయకులు బర్ల నాగభూషణం, రమణమూర్తి, ప్రధానోపాధ్యాయులు బిందు మాధవి, ఎం.అనిల్‌కుమార్, బల్లెడ కృష్ణారావు, ఆరింగి రాజు, మొగిలిపురి సీతాలు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : పంచమి సందర్భంగా సరస్వతి ఆలయంలో అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి పాల్గొన్నారు. అలాగే భవానీపురంలో సాముహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.

కవిటి : ఆర్ష విజ్ఞాన భారతిలో నిర్వహిస్తున్న అక్షరాభ్యాసం

కోటబొమ్మాళి: యర్నాగులపేట కూడలి వద్ద ఉన్న సరస్వతి ఆలయంలో అదిత్య పాఠశాల విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించామని కరస్పాండెట్ చింటు రాజారావు, ప్రిన్సిపాల్ శిమ్మ అప్పన్న తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు వారణాశి రామారావు, రాళ్లపాటి నర్సింహమూర్తి, మెండ రామినాయుడు, రెడ్డి సూరిబాబు, గుజ్జిడి కృష్ణారావు పాల్గొన్నారు.

ఆమెరికాలో జిల్లావాసి దుర్మరణం

ప్రజాశక్తి- నౌపడ

రవికుమార్ (ఫైల్)

సంతబొమ్మాళి మండలం ఎం.సున్నాపల్లికి చెందిన టి.రవికుమార్ (35) ఆమెరికాలో షిప్లో పనిచేసేందుకు ఈనెల 17న అమెరికా దేశానికి వెళ్లాడు. అక్కడ షిప్లో సీమ్యాన్‌గా చేరాడు. బుధవారం సాయంత్రం షిప్లో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కంటైనర్ పైనుంచి జారిపడి పడ్డాడు. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయం గురువారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఫోన్లో బాధిత కుటుంబ సభ్యులకు సంబంధిత కంపెనీ ప్రతినిధులు సమాచారం అందించారు. మృతుడికి భార్య శ్రావణి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రవికుమార్ మృతదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు కోరుతున్నారు.

శ్రీముఖలింగేశ్వర అర్చక సంఘం అధ్యక్షుడు మృతి

ప్రజాశక్తి- జలుమూరు

లింగన్న (ఫైల్)

శ్రీముఖలింగేశ్వర ఆలయ అర్చక సంఘం అధ్యక్షుడు తమ్మన్న పెద్ద లింగన్న (పార్వతీశం) (64) గురువారం వేకువజామున గుండెపోటుతో మృతి చెందారు. మృతుడినికి భార్య వెంకటలక్ష్మి, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద లింగన్న మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

ట్రోఫీని అందజేస్తున్న వరప్రసాదరావు

క్రికెట్ టోర్నీ విజేత గుమ్మలక్ష్మీపురం

ప్రజాశక్తి- కొత్తూరు

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో గోగుల చల్లంనాయుడు జ్ఞాపకార్థం ఈ నెల 11 నుంచి క్రికెట్ టోర్నీమెంట్ నిర్వహించారు. ఈ పోటీలో జిల్లా నుంచి కాకుండా ఒడిశా రాష్ట్రంలో నుంచి 95 టీమ్‌లు పాల్గొన్నాయి. 16 రోజులుగా రోజూ హోరాహోరీగా సాగింది. గురువారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో కొత్తూరు, లక్ష్మీపురం టీమ్‌లు తలబడ్డాయి. ఈ పోటీలో గుమ్మలక్ష్మీపురం విన్నర్‌గా, కొత్తూరు రన్నర్‌గా నిలిచాయి. విన్నర్‌కు రూ.33 వేలు, రన్నర్‌కు రూ.20 వేలు నగదు, ట్రోఫీలను ఎఎంసి ప్రతినిధి గోగుల వరప్రసాదరావు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పి.లక్ష్మణరావు అందజేశారు.

అభినందిస్తున్న మంత్రి అప్పలరాజు

బాలికలకు అభినందనలు

ప్రజాశక్తి- పలాస

ఈ నెల 23,24 తేదీల్లో అన్నమయ్య జిల్లాలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన బాల్ బ్యాడ్మింటన్ అండర్-17 బాలికల విభాగంలో కాశీబుగ్గ జెడ్‌పి స్కూల్ చెందిన ప్రియమణి, జోత్స్న గోల్డ్ మెడల్ సాధించారు. ఈ మేరకు గురువారం మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అభినందించారు. జాతీయస్థాయిలో విజయం సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పలాస ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డబ్బీర్ భవానీశంకర్, పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి, వజ్రపుకొత్తూరు ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, ఫ్రాన్సిస్, మండల విప్ జి.మోహనరావు, రాజశ్రీకాంత్ పాల్గొన్నారు.

డాక్టర్ లక్ష్మీప్రసన్నకు పరామర్శ

కాశీబుగ్గకు చెందిన డాక్టర్ లక్ష్మీప్రసన్న ఇటీవల సంభవించిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న మంత్రి అప్పలరాజు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సహాయం కావాలన్నా సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

జూడో పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

జూడో పోటీలకు విద్యార్థుల ఎంపిక

పొందూరు: మండలంలోని తాడివలస జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జిల్లా జుడో అసోషియేషన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యాన గురువారం జిల్లాస్థాయి జూడో సబ్ జూనియర్, క్యాడెట్ పోటీలను నిర్వహించి క్రీడాకారులను ఎంపిక చేశారు. జిల్లా జూడో సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పైడి సునీత, ఎపి క్రీడా ప్రాధికార సంస్థ జూడో శిక్షకులు పి.ఎస్.మణికుమార్ పర్యవేక్షణలో ఈ ఎంపికలు నిర్వహించారు. ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరి 3,4,5 తేదీల్లో కర్నూలులో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ ఎంపికలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లఖినాన హేమనాచార్యులు, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

కొత్తూరు: తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి కె.భాగ్యవతి, ఎఎంసి ఛైర్‌పర్సన్ గోగుల మాధవి, సర్పంచ్‌లు పడాల కృష్ణవేణి, కుంచాల రత్నాలు, వైసిపి మంల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, తహశీల్దార పి.బాల పాల్గొన్నారు.

ఆనందపురంలో అన్నదానం

జి.సిగడాం : మండలంలోని ఆనందపురంలో సాయిబాబా వార్షికోత్సవ మహోత్సవం గురువారంతో ముగిసింది. ఈ మేరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసర గ్రామాలకు చెందిన యాత్రికులు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకట సాయి, సర్పంచ్ మోహన్ ఎమ్మెల్యేకు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి మీసాల వెంకటరమణ, జెడ్‌పిటిసి కాయల రమణ, వైసిపి మండల అధ్యక్షులు బూరాడ వెంకటరమణ, మండల వ్యవసాయ సలహా సభ్యులు మక్కా వెంకటసాయిరాం పాల్గొన్నారు.

అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

టిడిపి, జనసేనది తప్పుడు ప్రచారం

ప్రజాశక్తి- పొందూరు

టిడిపి ప్రధాన కార్యదర్శి, చంద్రబాబునాయుడు తనయుడు లోకేష్ పాదయాత్రను, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తలపెట్టిన వారాహియాత్రను వైసిపి ప్రభుత్వం అడ్డుకుంటోందని నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎంపిపి కిల్లి ఉషారాణి, జెడ్‌పిటిసి లోలుగు కాంతారావులు విమర్శించారు. మండల కేంద్రంలో ఎంపిపి ఛాంబర్‌లో గురువారం విలేకరుతో మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు పోలీసు అధికారులు నిబంధనలు విధించారని తెలిపారు. గతంలో జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రకు టిడిపి ప్రభుత్వం నిబంధనలు విధించిందన్నారు. కానీ, ఇప్పుడు ఆంక్షలు విధించి అడ్డుకునేందుకు ప్రభుత్వం కుయుక్తులు

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

పన్నుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో పిఎసిఎస్ అధ్యక్షులు కె.రమణమూర్తి, నాయకులు జి.మోహన్, నాగరాజు, బి.కృష్ణ పాల్గొన్నారు.

బిజెపి విధానాలను ప్రతిఘటించాలి

ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలారి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

దేశంలో ఆర్‌ఎస్‌ఎస్ నడుపుతున్న బిజెపి పాసిస్టు, మతోన్మాద పాలకులను ప్రజలు సాగనంపాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారి పిలుపునిచ్చారు. నగరంలోని ఇల్లిసిపురంలోని అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు మామిడి క్రాంతి అధ్యక్షతన ఐఎఫ్‌టియు జిల్లా ద్వితీయ మహాసభలు గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విభజించి పాలించే మత, విష, విద్వేష, విధ్వంస రాజకీయాలను పాలనా విధానాలుగా మార్చుకుని పాశవిక నియంత పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులు, కార్మికులు, రైతులు, దళితులు, ఆదివాసులు, మహిళలు, మైనారిటీలు,

మాట్లాడుతున్న పోలారి

ఉద్యోగులు సైతం ఉద్యమాలతో మమేకమవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మహాసభల నిర్వహణ కమిటీ కన్వీనర్ తాండ్ర ప్రకాష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, అరుణోదయ రాష్ట్ర నాయకులు సన్నశెట్టి రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నేతింటి నీలంరాజు, దుర్గాసి గణేష్ పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : అవార్డు అందుకుంటున్న రాజశేఖర్

పలువురికి అవార్డులు

ప్రజాశక్తి పోలాకి

మండలంలోని గొల్లలవలస సచివాలయం పరిధిలో తోటాడ రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న బొర పావనికి రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు లభించిందని ఎంపిడిఒ ఈశ్వరరావు తెలిపారు. గణతంత్ర దినోత్సవంగా గుంటూరులో నిర్వహించిన రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ సి.హెచ్.హరిచరణ్ చేతులు మీదుగా అవార్డును అందుకున్నారని పేర్కొన్నారు. ఆమెకు స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు. అలాగే జిల్లాస్థాయి ఉత్తమ పంచాయతీ కార్యదర్శులుగా అవార్డులు అందుకున్న సంతలక్ష్మీపురం కార్యదర్శి మహేష్‌కి, జడూరు పంచాయతీ కార్యదర్శి జ్యోతికీ అభినందనలు తెలిపారు.

రాజశేఖర్‌కు..

టెక్కలి రూరల్ : టెక్కలి డివిజన్‌లో ఎపిఇపిడిసిఎల్ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న వి.ఎ.రాజశేఖర్‌కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం సిఎండి కార్యాలయంలో సిఎండి సంతోషిరావు చేతుల మీదుగా

పోలాకి : అవార్డు అందుకుంటున్న పావని

రణస్థలం రూరల్ : అవార్డు అందుకుంటున్న ఎస్ఐ రాజేష్

ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ అవార్డుతో బాధ్యత మరింత పెరిగిందని అన్నారు.

ఎస్ఐ రాజేష్‌కు...

రణస్థలం రూరల్ : విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన జె.ఆర్.పురం ఎస్ఐ గుండపు రాజేష్‌కి అరుదైన గౌరవం దక్కింది. గణతంత్ర వేడుకల సందర్భంగా ప్రశంసాపత్రం యూనివర్సిటీలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

నేడు మెళియాపుట్టి మండల సమావేశం

మెళియాపుట్టి : ఈ నెల 26న మండల సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపిడిఒ పి.చంద్రకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిపి రాణా ఈశ్వరమ్మ అధ్యక్షతన ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పూర్తి సమాచారంతో అధికారులు, విధిగా సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొవాలని అన్నారు.

ఆదిత్య ఆర్చరీ అకాడమీ ప్రారంభం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని అరసవల్లి కొయ్యాన కన్నయ్య కాలనీలో ఉన్న మున్సిపల్ పార్కులో ఆదిత్య ఆర్చరీ అకాడమీని గురువారం మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, ఛైర్మన్ చిట్టికం రాజేష్ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, వైసిపి నాయకులు మెంటాడ స్వరూప్, ఉంగటి రమణమూర్తి, దుంగ సుధాకర్ సభ్యులు హారిక మధుసూదనరావు, బొమ్మన ఈశ్వరప్రసాద్, పైడి గోవిందరావు, ఆరంజ్ శివాజీ ఒడిసి శ్రీనివాసరావు, గోలివి సింహాచలం, ఉప్పలపాటి లక్ష్మణరావు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు అమలుపై నిర్లక్ష్యం చూపిస్తున్నారని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పి.ఎం.జె.బాబు పేర్కొన్నారు. నగరంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితుల సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం అమలు చేసిన 28 పథకాలను రద్దు చేసి దళితులకు ప్రభుత్వం ద్రోమం చేసిందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు నవరత్నాలకు మళ్లించి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. ఈయన వెంట జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు గోర అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించండి

ప్రాంతీయ వైద్యారోగ్య అధికారి ఉమాసుందరి

మాట్లాడుతున్న ప్రాంతీయ వైద్యారోగ్య అధికారి ఉమాసుందరి

ప్రజాశక్తి- శ్రీకాకుళం

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని విశాఖపట్నం ప్రాంతీయ వైద్యారోగ్యశాఖ అధికారి ఉమా సుందరి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శ్రీకాకుళం రూరల్, అరసవల్లి, ఒప్పంగి, శ్రీకూర్మం గ్రామ సచివాలయాలను గురువారం సందర్శించారు. వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ పనితీరుపై ఆరా తీసి, సచివాలయాల్లో నిర్వహిస్తున్న పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ద్వారా సకాలంలో మెరుగైన వైద్యం అందించేలా విధులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, పిహెచ్‌సి వైద్యులు, అర్బన్ హెల్త్ కేంద్రం హెచ్‌సి లక్ష్మి, సచివాలయాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధర ప్రకటించాలి

ప్రజాశక్తి- పర్లాకిమిడి

సోమనాథన్ కమిషన్ ప్రకారం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని అఖిల భారత కిసాన్ మజ్దూర్ సభ జిల్లా కార్యదర్శి కేదార్ సబర్ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చ పిలుపు మేరకు రైతు సంఘాల ఆధ్వర్యాన గజపతి జిల్లా పర్లాకిమిడిలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల, కౌలు రైతుల అన్ని రుణాలను రద్దు చేయాలన్నారు. విద్యుత్ చట్టం-2022ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు ఉచితంగా బీమా సౌకర్యం కల్పించాలన్నారు. రైతు కార్మికులకు రూ.5 వేలు పింఛను

ర్యాలీ నిర్వహిస్తున్న రైతు సంఘం నాయకులు

అందజేయాలన్నారు. కార్యక్రమంలో అఖిల భారత కిసాన్ సభ కార్యదర్శి ముచ్చి బంగారు, ఒడిషా కృషక్ సభ నాయకులు దొండపాని రైతో, గజపతి జిల్లా రైతు కూలీ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రొక్కమ్ లోకనాథం, భారతీయ ఖెత్ మజ్దూర్ యూనియన్ నాయకులు జొన్న సుభాష్, చక్రధర్ నాయక్, రేవల్ల బాబూరావు, సుంకా సబర్, గోకుల్ దల బెహరా పాల్గొన్నారు.

శ్రమదానంతో అండర్‌పాస్ వే పనులు

బురదను తొలగిస్తున్న కూలీలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

పట్టణంలో మండపల్లి తోటూర్ వెళ్లే మార్గంలో రైల్ వే ట్రాక్ వద్ద అండర్ పాస్ వేలో బురదనీరు నిల్వ ఉండిపోయింది. దీంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులకు ఎన్నిసారుల చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో స్థానిక ఎంపిటిసి కాళ్ల గోపీ చొరవ తీసుకుని మిత్ర బృందం తో కలిసి గురువారం శ్రమదానం చేశారు. అండర్ పాస్ వేలో బురద తొలగించే పనులు చేపట్టారు. ఇది పూర్తయితే రైల్ వే గేట్ పడిన కొంత మంది వాహనచోదకలు రాకపోకలు ఇబ్బందులు తప్పుతాయి. అండర్ పాస్ వేలో బురద తొలగించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

పోస్టర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

పోలాకి: ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని గాతలవలస పంచాయతీ రాళ్లగోదయవలసలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ముద్రించిన పోస్టర్లను అందజేశారు. అనంతరం ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి ముద్దాడ భైరాగినాయుడు, వైసిపి మండల కన్వీనర్ కణితి కృష్ణారావు, మాజీ సర్పంచ్ రాయల మల్లేశ్వరరావు, రెంటికోట త్రినాథరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

జలుమూరు: మండలంలోని చల్లవానిపేట సబ్‌స్టేషన్‌లో పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నామని టెక్కలి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎ.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్ క్రాసింగ్ వర్క్స్, మెయింటెనెన్స్‌లో భాగంగా ఉదయం 08.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సబ్‌స్టేషన్ పరిధిలోని వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

సకాలంలో రుణాలు చెల్లించాలి

రణస్థలం రూరల్ : పైడిభీమవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులు సొసైటీ రుణాలను సకాలంలో రెన్యుల్ చేసుకుంటే రాయితీ వర్తిస్తుందని సొసైటీ సిఇఒ గిరి బుచ్చి రంగనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. పైడిభీమవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రైతులు రూ.లక్ష తీసుకున్న పంట రుణాలు ఏడాదిలోపు చెల్లించాలన్నారు. అలా చెల్లించిన వారికి కేంద్ర ప్రభుత్వం 3, రాష్ట్ర ప్రభుత్వం 4న శాతం చెల్లిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సున్నా వడ్డీ పథకం కింద నేరుగా రైతు ఖాతాకు జమ జమవుతాయని పేర్కొన్నారు. ఫిబ్రవరి 20లోగా సకాలంలో రుణాలు చెల్లించి రాయితీలు పొందాలని కోరారు.

మెమోంటోలను అందుకున్న రక్తదాతలు

16 మంది రక్తదానం

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి అభయం యువజన సేవా సంఘం 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళ్లర్పించారు. అనంతరం రక్తదానం చేసి ప్రాణదాతలు కండి అనే నినాదం ఇచ్చారు. ఈ మేరకు టెక్కలి జిల్లా ఆస్పత్రిలో 16 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఆస్పత్రి ఆర్ఎంఒ శ్రీరాములు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అభయం యువజన సేవాసంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు, అద్దాల వీరభద్రచారి, దున్న శ్రీనివాసరావు, పిల్లల రమేష్, ఎన్.సింహాచలం పాల్గొన్నారు.

యువత ఆర్థికసాయం

కంచిలి: మండలంలోని తలతంపర పంచాయతీ లండపుట్టుగకు చెందిన అనంత దొలాయి, ఢిల్లీ దొలాయి యువకులు ఇటీవల మృతి చెందారు. దీంతో నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న యువకులు రూ.2 లక్షలు విరాళాలుగా సేకరించారు. దీనిని సర్పంచ్ డాక్టర్ జగబంధు చేతుల మీదుగా గురువారం బాధిత కుటుంబాలకు నగదును అందజేశారు.

ఆర్థికసాయం అందజేస్తున్న సర్పంచ్ జగబంధు